భర్తను హత్య చేసిన

మహిళ అరెస్టు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 10: బండ రాయితో మోది భర్తను హత్య చేసిన మహిళను లంగర్‌హౌస్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్స్పెక్టర్ రఘుకుమార్ వివరాలను వెల్లడించారు. వనపర్తి జిల్లాకు చెందిన ముక్తార్ అహ్మద్ (55), నసీమా బేగం(48) దంపతులు. వీరి వివాహం 35 ఏండ్ల కిందట జరిగింది. ప్రస్తుతం వీరు లంగర్‌హౌస్ సమీపంలోని ఫ్లోర్‌మిల్ వద్ద ఉన్న డ్రీమ్ వెల్ఫేర్ సొసైటీలో అద్దెకు ఉన్నారు.

ముక్తార్ అహ్మద్ మేస్త్రిగా పనిచేశాడు. ఇదిలా ఉండగా.. ముక్తార్ అహ్మద్ తరచూ మద్యం తాగి వచ్చి భార్యను వేధించాడు. అతడి వేధింపులు భరించలేని ఆమె ఆదివారం తెల్లవారుజామున భర్తను బండరాయితో మోది హత్య చేసి పారిపోయింది. ఈ హత్య గురించి స్థానికులు ఆదివారం మధ్యాహ్నం పోలీసులకు సమాచారమివ్వగా.. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి ముక్తార్ అహ్మద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన పోలీసులకు.. భార్య నసీమా బేగం హత్య చేసినట్లు గుర్తించారు. ఫ్లోర్ మిల్ సమీపంలో నసీమా బేగంను పట్టుకున్న పోలీసులు.. పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారించగా.. వేధింపుల కారణంగానే భర్తను తానే బండరాయితో మోది హత్య చేసినట్లు ఒప్పుకుంది. మంగళవారం ఆమెను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని పోలీసులు తెలిపారు.

గంజాయి స్మగ్లింగ్‌లో యూపీ, ముంబై ముఠాలు

తుపాకుల సాయంతో అక్రమ రవాణా

తెలంగాణ మీదుగా అరకు నుంచి యూపీకి స్మగ్లింగ్

ఓఆర్ఆర్ వద్ద సైబరాబాద్ పోలీసులకు చిక్కిన ఘరానా ముఠా

ఐదుగురి అరెస్ట్, 254 కిలోల గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): తుపాకులు వెంట పెట్టుకొని, నకిలీ నంబర్ ప్లేట్ వాహనాలను వాడుతూ ఏపీ, ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా ముంబై, యూపీకి గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న డ్రగ్ మాఫియాను సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాసులు మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఠాకూర్ సచిన్ సింగ్, మహ్మద్ నదీమ్, మహ్మద్ సాక్లెయిన్, ప్రశాంత్ సింగ్, ముంబైకి చెందిన మహ్మద్ సలీం కలిసి గంజాయి అమ్మకాలు, రవాణా చేయడంలో ఆరితేరారు. యూపీలోని వినోద్‌కుమార్ యాదవ్‌తో కలిసి సచిన్ సింగ్ ముఠా గత ఐదేండ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి యూపీకి డ్రై గంజాయిని రవాణా చేస్తున్నాడు. ఈ క్రమంలో గత మూడు నెలల్లో మూడు దఫాలుగా 270 కిలోల గంజాయిని ఒడిశాలో రాజు అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలుచేసి, దానిని యూపీలో అమిత్‌సింగ్ అనే డ్రగ్ స్మగ్లర్‌కు విక్రయించారు. గంజాయి రవాణా చేయడంలో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు తమ వెంట తుపాకీ ఉండాలని భావించిన సచిన్.. యూపీలోని సునీల్‌సింగ్ అనే వ్యక్తి వద్ద నుంచి .32 కంట్రీమేడ్ పిస్టల్‌తో పాటు 11 రౌండ్లు కొనుగోలు చేశాడు. ఈ నెల 6న సచిన్ తన ముఠాలోని నదీమ్, సాక్లెయిన్, సలీమ్‌ను తమ వాహనానికి అరకు నుంచి హైదరాబాద్ వరకు ఎస్కార్ట్ చేయాలని కోరుతూ.. వారిని ముంబై నుంచి విజయవాడకు రప్పించాడు. దీంతో సచిన్, వినోద్, రవి, ప్రశాంత్ ముంబై నుంచి వచ్చిన వారితో విజయవాడలో కలుసుకున్నారు. ఈ నెల 8న అరకులో రాజు అనే వ్యక్తి వద్ద నుంచి 254 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. ఇందులో 150 కిలోలు యూపీలోని అమిత్ సింగ్‌కు, మరో 100 కిలోలు ముంబైకి తరలించాలని ప్లాన్ చేశారు. ఇదిలాఉండగా.. ఈ ముఠా హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై నుంచి యూపీ వెళ్తున్నదన్న సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటీ, రాజేంద్రనగర్ పోలీసులు కలిసి అక్కడ నిఘా పెట్టారు. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో ఒక కారులోంచి ముంబైకి తరలించాల్సిన గంజాయిని మారుస్తూ ఈ ముఠా పోలీసులకు చిక్కింది. సచిన్, నదీమ్, సాక్లెయిన్, సలీం, ప్రశాంత్‌ను అరెస్ట్ చేయగా.. మిగతా వారు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి కార్లను, కంట్రీమేడ్ పిస్టల్, 11 రౌండ్లు, 254 కిలోల గంజాయి, తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 1,04,65,700 ఉంటుందని పోలీసులు వెల్లడించారు. కాగా, ఈ గంజాయి ముఠా పోలీసులపై కాల్పులు జరిపిందన్న వార్త నెట్‌లో చక్కర్లు కొట్టింది. దీనిపై సైబరాబాద్ పోలీసులు స్పందిస్తూ.. ఎలాంటి కాల్పులు జరుపలేదంటూ ఒక ప్రకటన విడుదల చేశారు.

సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన సొమ్ము వెనక్కి

రెండు కేసుల్లో రూ.1.09 కోట్లు వాపస్

కేసు దర్యాప్తు చేసిన సిబ్బందిని అభినందించిన సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): ట్రేడింగ్ పేరుతో సైబర్‌నేరగాళ్లు వేసిన వలలో చిక్కుకొని రెండు వేర్వేరు ఘటనల్లో మోసపోయిన బాధితుల సొమ్ములో రూ.1.09 కోట్లు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు బాధితులకు తిరిగి ఇప్పించినట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బేగంపేటకు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగికి ట్రేడింగ్ పేరుతో పరిచయమైన సైబర్‌నేరగాళ్లు.. దఫ దఫాలుగా రూ. 1,22,26,205 మోసం చేశారు. అలాగే, మరో రిటైర్డు ఉద్యోగిని రూ. 32.10 లక్షలు మోసం చేశారు. ఈ రెండు కేసులను నమోదు చేసుకున్న ఇన్‌స్పెక్టర్లు కె.మధుసూదన్‌రావు, పి.సురేశ్, ఏసీపీలు శివమారుతీ, చాంద్‌పాషా నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. నిందితుల బ్యాంకు ఖాతాలను గుర్తించి బాధితుల సొమ్మును ఫ్రీజ్ చేశారు. ఇందులో రూ.80 లక్షలు ఒక కేసులో, మరో కేసులో రూ. 29.10 లక్షలు ఫ్రీజ్ చేసినట్లు సీపీ తెలిపారు. ఈ కేసులను కోర్టు దృష్టికి తీసికెళ్లగా.. కోర్టు ఆదేశాలతో బ్యాంకులు తిరిగి ఆ నగదును వెనక్కి పంపించాయని తెలిపారు. ఈ మేరకు 2వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఈశ్వరయ్య ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ కేసులు దర్యాప్తు చేసి, పోయిన సొత్తును బాధితులకు తిరిగి ఇప్పించడంలో కృషి చేసిన సిబ్బందిని సీపీ అభినందించారు.

బాలిక కిడ్నాప్, ఆపై లైంగికదాడి

నిందితుడికి ఐదేండ్ల జైలు, జరిమానా

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబర్ 10(నమస్తే తెలంగాణ): ప్రేమ పేరుతో బాలికను కిడ్నాప్ చేసి, లైంగికదాడికి పాల్పడిన నిందితుడు మిడతపల్లి విక్రమ్(25)కు ఐదేండ్ల జైలు శిక్ష, పదివేల జరిమానా విధిస్తూ, బాధిత బాలికకు లక్ష రూపాయల పరిహారం అందజేయాలని రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిచ్చింది. ప్రత్యేక పీపీ సునీత కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లాకు చెందిన బాధితురాలి కుటుంబం హయత్‌నగర్ పరధిలోని బంజారాకాలనీలో ఉంది. బాధిత బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా.. వీరి గ్రామానికే చెందిన నిందితుడు విక్రమ్ కాలేజీకి దగ్గరలో ఉన్న కార్ షోరూంలో పనిచేస్తూ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు ప్రేమ పేరుతో బాలికను నమ్మించాడు. పెండ్లి చేసుకుంటానని చెప్పి.. 2018, ఆగస్టు 3న బాలికను తీసుకువెళ్లి బలవంతంగా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం వారం రోజుల తరువాత నిందితుడు బాలికను హయత్‌నగర్ బస్టాండ్ సమీపంలో విడిచిపెట్టి పారిపోయాడు. బాలిక తల్లి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు విక్రమ్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

గణేశ్ మండపం వద్ద.. విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 10: గణేశ్ మండపం వద్ద విద్యుత్ షాక్ తగిలి టెంట్‌హౌస్‌లో పనిచేసే ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై షఫీ కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రహ్లాద్ ప్రధాన్ (35) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి బతుకమ్మకుంటలో ఉంటూ.. తిలక్‌నగర్‌లోని ఓ టెంట్‌హౌస్‌లో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. నారాయణగూడ పద్మశాలీ భవన్ సమీపంలో బాయ్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపానికి అవసరమైన టెంట్ సామగ్రిని తీసుకొచ్చాడు. వర్షాలు రావడంతో.. మండపం లోపలికి నీరు రాకుండా ఉండేందుకు కవర్ వేయాలని ఆ మండపం నిర్వాహకులు సూచించారు. నిచ్చెన సహాయంతో మండపం పైకి ఎక్కి కవర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగలడంతో ఒక్కసారిగా కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మండపం నిర్వాహకులు గమనించి స్థానికంగా ఉన్న ఓ దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని ప్రహ్లాద్ ప్రధాన్ కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ప్రహ్లాద్ ప్రధాన్ మృతదేహానికి ఉస్మానియా దవాఖానలో పోస్టుమార్టం చేశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై షఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దేశంలో అక్రమంగా తిష్టవేసిన నైజీరియన్

డిపోర్టు చేసిన హెచ్‌న్యూ అధికారులు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): దేశంలో అక్రమంగా తిష్టవేసిన ఒక నైజీరియన్‌ను హైదరాబాద్ పోలీసులు డిపోర్టు చేశారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర కథనం ప్రకారం.. నైజీరియాకు చెందిన ఇకెజి ఇన్నోసెంట్ ఎన్‌డుక 2009లో టూరిస్ట్ వీసాపై ముంబైకి వచ్చాడు. మొదట గుజరాత్‌లోని సూరత్‌లో స్క్రాప్ వ్యాపారం చేసి, ఆ తర్వాత త్రిపుర, తమిళనాడు రాష్ట్రాల్లో నాలుగేండ్ల పాటు బట్టల వ్యాపారం చేశాడు. 2014లో తమిళనాడు నుంచి బెంగళూరుకు తన మకాం మార్చాడు. 2024, మే నెలలో హైదరాబాద్‌కు వచ్చి.. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అసలు పాస్‌పోర్టు, వీసాలు లేకుండానే అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడయ్యింది. అసలు తన గుర్తింపును బయట పడకుండా, ఫేక్ ఐడెంటీ కార్డులతో పాటు నకిలీ పేరుతో ఇక్కడ చలామణి అవుతున్నట్లు వెల్లడయ్యింది. దీంతో అతడు ఎక్కడ తిరగకుండా కట్టడి చేశారు. హైదరాబాద్ ఎఫ్ఆర్ఆర్ఓ నుంచి డిపోర్ట్ ఆదేశాలు తీసుకొని ఈ నెల 7న ముంబై ఎయిర్‌పోర్టు నుంచి నైజీరియా దేశానికి డిపోర్టు చేశారు.

భుజంగరావుకు మధ్యంతర బెయిల్ పొడిగింపు

వచ్చేనెల 1న కోర్టు ఎదుట హాజరు కావాలి

ఆదేశించిన న్యాయస్థానం

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ భుజంగరావుకు మధ్యంతర బెయిల్ గడువును ఈ నెల 30 వరకు పొడిగిస్తూ 1వ అదనపు జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గచ్చిబౌలిలోని క్యాంటినెంటల్ ఆస్పత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్యుల సలహా మేరకు దాఖలు చేసిన పిటిషన్‌పై అదనంగా మరో 20 రోజుల వెసులుబాటు కల్పిస్తూ కోర్టు ఆదేశించింది. వచ్చేనెల 1న కోర్టు ఎదుట హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అతడికి ఇచ్చిన 15 రోజుల మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో మరో 45 రోజుల పాటు సమయం కావాలని నిందితుడి తరపు న్యాయవాది కోర్టును కోరగా.. 20 రోజుల పాటు పొడిగిస్తున్నట్టు కోర్టు తీర్పును ప్రకటించింది. గుండె సంబంధిత వ్యాధితో చికిత్స కొనసాగుతున్నందున శస్త్ర చికిత్స చేసేందుకు వీలు కల్పిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గతంలో విధించిన షరతులు వర్తిస్తాయని కోర్టు స్పష్టం చేసింది. వచ్చే నెల 1వ తేదీన ఉదయం 10.30 గంటలకు నిందితుడు 14వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ కోర్టు ఎదుట హాజరు కావాలని కోర్టు పేర్కొంది. జైలు అధికారులు ఈ ఉత్తర్వుల ప్రకారం తదుపరి విచారణకు చర్యలు చేపట్టాలని తెలిపింది.

వారాసిగూడ ప్రధాన రోడ్డు మార్గంలో పేరుకుపోయిన చెత్తతో బాటసారులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ముస్తాబవుతున్న మినీ ట్యాంకు.. నాలుగో రోజు వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి తరలిన వినాయకులు

బై.. బై.. గణేశా..

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
OS No. 907 of 2021
BETWEEN :
M/s. ICICI Bank Limited ...Plaintiff
And
Rajat Yadav ...Defendant
To,
Rajat Yadav
S/o. Ashok Kumar Yadav Flat No. 304, Sri Maruthi Nivas, Sudarshan Nagar, Serilingampally, Hyderabad-38.
Please take Notice that the above OS No. 907 of 2021 is stand posted to 01.10.2024 at 10:30 AM for your appearance You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
(By ORDER OF THE COURT
Hyderabad 05.09.2024
B. PRAVEEN KUMAR Advocate

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
OS No. 2799 of 2021
BETWEEN :
M/s. ICICI Bank Limited ...Plaintiff
And
Haribabu Maragani ...Defendant
To,
Haribabu Maragani
S/o. Sahadevudu Maragani
LIG 112/1, Near Temple Kanaka Durga, KPHB Colony, 3rd Phase, Kukatpally Hyderabad.
Please take Notice that the above OS No. 2799 of 2021 is stand posted to 01.10.2024 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad, 05.09.2024
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR Advocate

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
OS No. 2918 of 2021
Between :
M/s. ICICI Bank Limited ...Plaintiff
And
KARLAKANTI SRAVANTHI ...Defendant
To,
KARLAKANTI SRAVANTHI
D/o. Karlakanti Joseph, Age : Major, Occ : Pvt Employee, Plot No. 102, Block A, Shanthi Guru Apartment, Street 3, Habsiguda, Tarnaka 07, Hyderabad
Please take Notice that the above OS No. 2918 of 2021 is stand posted to 01.10.2024 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad, 05.09.2024
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR ADVOCATE

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085
NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ
★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624.
NT-331761

TRAINING
★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044.
NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618.
NT-333108

BUSINESS OFFER
★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546.
NT-332644

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + భాశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377.
NT-336713

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715.
NT-331743

VEHICLE FOR SALE
★M/s IndusInd Bank Ltd. Vehicle for Sale as is where condition through Open Auction Commercial Vehicle1. AP09TA6029 Ashok Leyland 2214/18S. Ph: 9666631388 / 9246242516.
NT-331767

PLOT FOR SALE

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722
★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550
★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566.
NT-336711

HMDA PLOTS
★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

LAND FOR SALE
★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888.
NT-326226

HOUSE FOR SALE
★G+1, Vansthalipuram, West Face, 125 Sq. yards House for Sale. 9912463727, 9985853727.
NT-333054

WANTED
jobs Apply Now!
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-333110
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709.
NT-336708
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899.
NT-331758-All
★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764.
NT-331680

CHANGE OF NAME
★I, SAPPIDI SINDHU REDDY, D/o. Sappidi Venkat Reddy, R/o. H.No. 8-6-217, FCI Colony, Vanasthalipuram, R.R. Dist., T.S. I have Changed My Name from SAPPIDI SINDHU to SAPPIDI SINDHU REDDY.
NT-333123

CHANGE OF NAME
★I, PARIMI SRINIVAS, S/o. P.Ramachandra Rao, 3rd Floor, Plot-343, SK Mahathi, Matrusri Nagar, Miyapur, Hyderabad-500 049 have Changed My Name to PARIMI SRINIVAS CHOWDARY for all future purposes.
NT-23231
★I, LOMITE HEERA BAI, W/o. Sridhar Kare, R/o. H.No. 2080, MIG BHEL, Serilingampally, Nallagandla, Ranga Reddy District, Hyderabad-502 032 have Changed My Name to KARE HEERA for all purposes.
NT-11883
★I, MOGULLA SRINIVAS, S/o. Mogulla Shambaiah, R/o. H.No. 3-4-63/37/B, Aravind Nagar, Ramanthapur, Hyderabad, Telangana-500 013. My Son Name is Changed from MOGULLA AKSHAY to MOGULLA PRANAVA SAI with Affidavit Dated 09-09-2024.
NT-1844
★I, ASHA KUMARI JAIN, S/o. R.Kewalichand Jain, R/o. 1-10-247/2/A/1, Ashok Nagar, Musheerabad, Pin Code-500 020, Hyderabad have Changed My Name as ASHA JAIN and Father Name as Roop Chand Kewali Chand Jain.
NT-333055
★I, GOPAL ADE, S/o. Sri Bhaiyyaji Ade, R/o. Block A, Flat No. G8, Ashvita Mahindra, Hafeezpet Road, KPHB, Kukatpally, Hyderabad-85 has Changed My Name as GOPAL B ADE.
NT-335158

LOST
★I, NAGA VENKATA KUMARI YADAV AAVULA, W/o. Madhu Sudhana Rao Thelajala, R/o. Plot No. 3, H.No. 8-6-1072/1/A, New Venkata Ramana Colony, Road No. 11, Vanasthalipuram, Saroornagar, K.V.Ranga Reddy Dist., T.S. I Lost My Original Passport No. R0145856 on 07-07-2024 while travelling from My home to Rythu Bazar, Vanasthalipuram. If anybody found, please Contact: 9177133823.
NT-Rajesh
★I, T.ANJANEYULU, S/o. T.Appaiah, R/o. PL. No. 75, Tirumala Nagar, Kanchanbagh, Hyd. Lost My Sale Deed Doc.No. 1655/ 2009, Link Doc.No. 5993/1998, 6550/2002, 8451/2003 & Bldg. Plan approval No. 214/09, while travelling from My home to SRO L.B.Nagar. If anybody finds, Contact: 9013505239.
NT-333121
★I, MAHESWARAM RAGHUVEERA CHARI, S/o. Maheswaram Veera Chari, R/o. D.No. 3-73/38, P.No. 2, Sadhana Colony, Pasumamla (V), Hayathnagar, Abdullapurmet (M), R.R. Dist., T.S. I Lost My Original Sale Deed Document No. 198/2021 (Assessment No. 1176011193), while shifting house. If anybody found, please Contact: 94920 38879.
NT-333122
★I, RAVI SHANKAR CHOUDARY, S/o. C.V.GIRI, R/o. E1008, Sy.No. 148, Rajapushpa Atria, Golden Mile Road, Kokapet, Gandipet (M), R.R. Dist-75 has Lost My Son's (VARNITH CHOUDARY) Passport No. U6703352, while travelling from Narsingi to Kokapet. If anyone found, pls. Cont: 9642991622.
NT-332646

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మరియు మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి సమాచారం: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #6-3-683, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.13, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205